జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 31-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 150 పేజీలు: 8 వెల : రూ.7



## బాణసంచా ధరలు.. మండుతున్నాయ్!

* వ్యాపారులు సిండికేట్
* ఆకాశాన్ని అంటిన క్రాకర్స్
* గగ్గోలు పెడుతున్న సామాన్యులు
* ధరల నియంత్రణలో అధికారులు విఫలం

**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 30 (వార్త):** బాణసంచా ధరలు పేలుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు వీటి ధరలు చూసి బెంబేలెత్తిపోతున్నారు. వెయ్యి రూపాయలకు కనీసం నాలుగు ఐటమ్స్ కూడా రావడం లేదు. బాంబు మాట పక్కన పెడితే తారాజువ్వలు, కాకరొత్తులపై కూడా చేయి వేయలేకపోతున్నారు. చిచ్చుబుడ్డీల ధరలు సుర్రుమంటున్నాయి. తారాజువ్వలు దూసుకుపోతున్నాయి. బాణసంచా సామగ్రి విక్రయానికి రెండు రోజులు మాత్రమే గడువుండడంతో ఎలాగైనా క్యాష్ చేసుకోవాలన్న ఉద్దేశంతో వ్యాపారులు సిండికేట్ అయి మందుగుండు సామగ్రి ధరలను ఆమాంతం పెంచేశారు. హెూల్‌సేల్ షాపుల్లో తక్కువ ధరకు బాణసంచా లభ్యమయ్యేది. ప్రజల నుంచి వస్తున్న డిమాండ్ బట్టి వారు కూడా ధరలను పెంచేశారు. బాణసంచా ప్యాకెట్లపై ఉన్న ఎంఆర్‌పీ ధరలను లెక్కగడుతూ చివరకు పది శాతం తగ్గిస్తున్నట్లు చెబుతూ క్యాష్ చేసుకుంటున్నారు. దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలకు గాను జిల్లా వ్యాప్తంగా 94 షాపులకు అధికారులు అనుమతులు మంజూరు చేశారు. బుధవారం రాత్రి నుంచే శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో విక్రయాలను ప్రారంభించారు. కొందరు ముందుగానే సరుకులను తెప్పించి షాపు పెట్టిన వెంటనే అమ్మకాలు ప్రారంభించారు. మరికొందరు ఒడిశా నుంచి బాణసంచా దిగుమతి చేసి రహస్య ప్రాంతాల్లో నిల్వ ఉంచి విక్రయాలు చేప డుతున్నారు. వ్యాపారులు సిండికేట్ కావడంతో ధరలు తగ్గించడం లేదు. దీనికితోడు అధికార పార్టీకి చెందిన కొందరు ఈ షాపులను నిర్వహిస్తుండడంతో అధికారులు సైతం బాణసంచా ధరలను నియంత్రించలేకపోతున్నారు. ఇక పోలీసు, అగ్నిమాపక శాఖ, తదితర శాఖలకు మామూళ్లు ఇవ్వాల్సివస్తుందని, సమయం తక్కువగా ఉండడం, లైసెన్సు, రవాణా, నిర్వహణ భారం అధికం కావడం వల్ల ధరలు పెంచాల్సివస్తోందని వ్యాపారులు తమ వాదనను వినిపిస్తున్నారు.






## గంజాయితో ఏడుగురు అరెస్టు

**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 30 (వార్త):** ఎచ్చెర్ల మండలంలోని దుప్పలవలస గురుకుల పాఠశాల వెనక ఉన్న లేఅవుట్‌లోని తుప్పల్లో రెండు కిలోల గంజాయితో బుధవారం ఏడుగురు యువకులను అరెస్టు చేసినట్లు జె.ఆర్.పురం సీఐ ఎం.అవతారం తెలిపారు. నిడిగట్ల చరణ్, సవలాపురపు వంశీ, సూర రాజ్‌కుమార్, లక్కవరపు ప్రసాద్‌కుమార్, గుండ్రపు బాలగణపతి, పిన్నింటి చంటి, కూన సాయికిరణ్‌ఈ నెల 23న పర్లాకిమిడికి చెందిన సగపల్లి పవన్ వద్ద రూ.20 వేలకు గంజాయిని కొనుగోలు చేశారు. వాటిని దుప్పలవలస వద్ద వాటాలు వేసుకుంటుండగా ముందస్తు సమాచారం మేరకు ఎచ్చెర్ల ఎస్సై వి.సందీప్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. వీరి నుంచి గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్‌లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎచ్చెర్ల ఎస్సై సందీప్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అవతారం తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, తాగినా, తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. యువత గంజాయికి బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.



## నాగావళి నదీతీరం.. అభివృద్ధే ధ్యేయం

* శ్రీకాకుళం నగరంలో పార్కుల సుందరీకరణకు చర్యలు
* కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, అక్టోబర్ 30(వార్త):** నగరంలోని నాగావళి నదీ తీర ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పునరుద్ఘాటించారు. దీనికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ను ఆదేశించారు. నాగావళి నదీ సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టు(సీఎన్ఆర్డీపీ) అమలులో భాగంగా శ్రీకాకుళం బలగ జంక్షన్ నుంచి కలెక్టర్ బంగ్లా వరకు గల నాగావళి నదీ పరీవాహక ప్రాంతాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నాగావళి రివర్ వ్యూ పార్క్ సహా డైమండ్ పార్క్, పీఎన్ కాలనీ లోని జన్మభూమి పార్కు లను పరిశీలించారు. నగరంలోని అన్ని పార్కులను సుందరీకరించి, ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ కు ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని పార్కుల సుందరీకరణ చర్యల్లో భాగంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్థానికులతో మమేకం అయ్యారు. వారితో మాట్లాడి, సుందరీకరణపై చర్చించారు. అనంతరం నగరంలోని 132 కేవీ విద్యుత్ లైన్ అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మాజీ మంత్రి అప్పలరాజుకు స్వల్ప అస్వస్థత

**పలాస, అక్టోబర్ 30(వార్త):** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ఆయన తన ఇంట్లో జిమ్ అధిక సమయం చేయడంతో అస్వస్థత పాలయ్యారు. తక్షణమే స్పందించిన కుటుంబసభ్యులు శ్రీకాకుళం తరలించి, వివిధ వైద్య పరీక్షలు జరిపించారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ అబ్జర్వేషన్‌లో ఉంచినట్లు ప్రముఖ గుండె సంబంధిత వైద్య నిపుణులు అన్నాజీరావు తెలిపారు.



# నిబంధనలు పాటించకుంటే లైసెన్స్ రద్దు

**-మద్యం దుకాణదారులకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట హెచ్చరిక**

**కొత్తూరు, అక్టోబరు 30(వార్త):** మద్యం దుకాణాలు నిబంధనలు పాటించకపోతే లైసెన్సులను రద్దు చేస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ హెచ్చరించారు. బుధవారం ఆయన మాతలలోని తన క్యాంపు కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. జిల్లాలో కొన్ని చోట్ల నిబంధనలు ఉల్లంఘిస్తూ మద్యం వ్యాపారం చేస్తున్నట్టు సమాచారం వచ్చిందన్నారు. ఎమ్మార్పీ రేట్లకే మద్యం విక్రయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా స్పష్టంగా తెలియజేశారన్నారు. దుకాణాల్లో లూజు విక్రయాలు చేయకూడదని, గ్రామాల్లో ఎటువంటి బెల్ట్ షాప్‌లకు అనుమతి లేదని, ధంలను దుకాణంలో కనిపించేలా వేలాడ తీయాలని, సీసీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే సదరు దుకాణంపై మొదటిగాసారిగా రూ.5 లక్షల జరిమానా విధించి, ఆపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. అప్పటికీ వారు నిబంధనలు పాటించకుండా వ్యాపారం చేస్తే లైసెన్సు రద్దు చేస్తామన్నారు. సామాన్య ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ నూతన మద్యం పాలసీని చేపట్టిందన్నారు. ప్రజలకు ఏ ఆటంకాలు ఏర్పడకుండా వ్యాపారాలు చేయాలని సూచించారు. మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకి అమ్మకం చేపట్టినా, గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించినా వెంటనే ప్రభుత్వ అధికారుల దృష్టికి, తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి చెడ్డపేరు తీసుకొచ్చేలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా చేరండి

**వంగర, అక్టోబర్ 30(వార్త):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా ఉపాధ్యాయులు చేరాలని యూటీఎఫ్ వంగర మండల అధ్యక్షుడు ఎం.ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన వంగరలో ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడారు. వచ్చే మార్చిలో జరగబోయే ఎన్నికకు గాను ఓటరుగా నమోదు కావడానికి నవంబర్ 6 చివరి రోజు అని తెలిపారు.

ఓటరుగా చేరి సమాజ శ్రేయస్సు, విద్యారంగ అభి వృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరా రు. అనంతరం వంగరలోని పాఠశాల లను సందర్శించారు. ఉపాధ్యాయ ఓటర్‌గా నమోదు ఆవశ్యకతను తెలియ జేస్తూ ఫారం-19ను అందజేశారు. మద్దువలస జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ నారాయణరావుకు ఓటర్‌గా నమోదుకు ఫారం 19ను అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.గౌరీశంకరరావు, కార్యదర్శి పి.శ్రీరామమూర్తి, పల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.



# విత్తన శుద్ధితో వేరుశనగ అధిక దిగుబడి



**పోలాకి, అక్టోబర్ 30(వార్త):** విత్తన శుద్ధితో వేరుశనగ దిగుబడి పెంచవచ్చని మండల వ్యవసాయ అధికారి చిరంజీవి అన్నారు. బుధవారం ఆయన కుసుమపోలవలసలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొన్నారు. వేరుశనగ విత్తనశుద్ధికి కిలోకు 1.0గ్రా టెబ్యుకొనజోల్ లేదా 3గ్రా మ్యంకోజెబ్ పొడి మందును పట్టించాలన్నారు. కాండం కుళ్లు వైరస్ తెగులు ఆశించే ప్రాంతాల్లో కిలో విత్తనానికి 2 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. వేరు పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే ప్రాంతమైతే కిలో విత్తనానికి 6.5 మి.లీ క్లోరిఫైరిఫాస్ లేక 2 మి.లీ ఇమిడా క్లోప్రిడ్ చొప్పున కలిపి శుద్ధి చేసుకోవాలన్నారు. వరిలో కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు వెంకటేష్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, రామాబాబు, స్వామి, త్రినాథ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించాలి

**సంతబొమ్మాళి, అక్టోబర్30(వార్త):** మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించా లని, బ్యాంకు సేవలు చేసుకోవాలని డీసీసీబీ డీజీఎం బసవలింగం అన్నారు.

బుధవారం ఆయన బోరుభద్రలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తమ బ్యాంకు ద్వారా సీనియర్ సిటిజన్స్, 10 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రత్యేక డిపాజిట్ పథ కం ఉందన్నారు. దీపావళి సందర్భంగా ధనవర్ష పథకం ప్రవేశపెట్టామని, దీనిపై 333 రోజులకు 7.5% వడ్డీ ఇస్తామన్నారు. వ్యవసాయ రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నామని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

కార్య క్రమంలో కోటబొమ్మాళి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఉషాశాంతి, సూపర్‌వైజర్ రవిచంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.






## పారిశుధ్యం లేకుంటే సిబ్బందిపై చర్యలు

**పలాస, అక్టోబర్ 30(వార్త):** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం 2వ వార్డు పరిధిలోని నెమలి, నారాయణపురం ప్రాంతాల్లో బుధవారం కమిషనర్ నడిపేన రామారావు పర్యటించారు. స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. రోడ్లపై ఉన్న పశువులను గుర్తించి, వాటి యజమానులకు పలు సూచనలు చేశారు. శానిటేషన్ సమస్యలపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సిబ్బంది అలక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మెగా వైద్య శిబిరం విజయవంతం




**పలాస, అక్టోబర్ 30(వార్త):** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పలాస పోలీస్‌స్టేషన్లో జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని సీఐ దాడి మోహన్‌రావు ప్రారంభించారు. సాధారణ వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు, కంటి వ్యాధులు, బీపీ, షుగర్, రక్త పరీక్షలు జరిపారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగంలో క్యూ లైన్లు ఏర్పాటు



**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో కొలువై ఉన్న శ్రీ మధుకేశ్వర స్వామి కార్తీక మాస ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భారీ క్యూ లైన్ ఏర్పాటు చేశారు. క్యూలైన్లతోపాటు భక్తులకు నీడనిచ్చే టెంట్లు, షామియానాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.ప్రభాకరరావు తెలిపారు. గర్భగుడిలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ వెలుగులతో పూజలు జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు.

## రైతులకు ఈ క్రాప్ నమోదు పత్రాలు

**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** ఈ క్రాప్ నమోదు పత్రాలను రైతులకు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ అధికారిణి సునీత తెలిపారు. బుధవారం ఆమె నరసన్నపేటలోని ఒకటో సచివాలయ పరిధిలో రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమీక్ష చే పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ ఈ పత్రాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ రవీంద్ర భారతి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కరవంజలో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు



**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** విద్యార్థులు సరైన పోషక ఆహారం తీసుకుంటే కంటి వ్యాధులు దూరమవుతాయని నేత్ర శస్త్ర చికిత్స సహాయ నిపుణుడు బాల గంగాధర్ రాజు తెలిపారు. బుధవారం ఆయన జలుమూరు మండలం కరవంజ లోని ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 మందిలో దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. 200 మంది విద్యార్థులకు రెండు విడతలుగా పరీక్షలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలు

**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** గ్రంథాలయాల్లో నిరుద్యోగులకు అవసర మయ్యే పోటీ పరీక్షల పుస్తకాలను ఏర్పాటు చేశామని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా తెలిపారు. బుధవారం ఆయన సారవకోటలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథా లయ అధికారిణి సాయమ్మకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠకులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## కాలువలపై పలకలు లేక అవస్థలు



**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** సారవకోట మండలంలోని బుడితిలో మురుగు నీటి కాలువలపై పలకలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల కాలువలలో యంత్రాలు సహాయంతో మురుగు తొలగించి దానిపై పలకలు వేయకపోవడంతో మళ్లీ కాలువల్లోకి చెత్తా చెదారం చేరింది. దీంతో నీటి కాలువలోకి దిగి పూడికలు తొలగించుకోవాల్సి వస్తోందని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పలకలు ఏర్పాటు చేయించాలని వారు కోరారు.

## విద్యార్థుల ర్యాలీ



**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** ఐక్య భారత్ సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని నెహ్రూ యువకుల కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ ఉజ్వలకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విద్యార్థులతో నరసన్నపేటలో ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** జలుమూరు మండలం మహ్మద్‌పురం ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు హెల్త్ సూపర్ వైజర్ చిన్న రాజులు తెలిపారు. సైరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం ఈ పరీక్షలను చేపట్టామన్నారు. ఇటీవల వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉండడంతో వాటిని అదుపు చేసేందుకు ముందు చర్యలు చేపడుతున్నామన్నారు మందులను కూడా అందజేశామని తెలిపారు.



# నరసన్న చెరువు.. కనుమరుగేనా?

- ఆక్రమణలతో కుంచించుకుపోతున్న వైనం



**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** నరసన్నపేటలో నడిబొడ్డున ఉన్న నరసన్న చెరువు కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. 60 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు గతంలో నిండుకుండలా నీటితో కళకళలాడుతూ దర్శనమిచ్చేది. అనంతరం ఆక్రమణలతో ఈ చెరువు కుదించుకుపోయింది. దీనికి తోడు ఇదే చెరువు వద్ద టాక్సీ యూనియన్, వ్యాన్లు పెట్టుకునేందుకు ప్రజా ప్రతినిధులే దగ్గరుండి చెరువును కప్పేసి వారికి అందజేసిన పరిస్థితి నెలకొందని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో ఈ చెరువు కానరాకుండా పోయే ప్రమాదం పొంచి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా దర్బార్‌లో ఫిర్యాదుల వెల్లువ



**కొత్తూరు, అక్టోబరు 30(వార్త):** కొత్తూరులోని రెవెన్యూ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు వినతులు వెల్లువెత్తాయి. ఈ దర్బార్‌లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు వివిధ సమస్యలపై ఫిర్యాదు చేశారు.

కర్లెమ్మ పంచాయతీలో భూము ల రీ సర్వేలో జరిగిన అక్రమాలను సరిదిద్ది, ఇందుకు కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. శ్రీకాకుళం రోడ్డులోని కల్వర్టును మూసివేయడంతో రోడ్డు పాడైపోయి, సమీప ప్రజలు మురుగునీటి ద్వారా నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నివగాం రోడ్డులో ఉన్న హరిజన వీధిలో దశాబ్దాలుగా ఉన్న సామాజిక భవనం శిథిలావస్థకు చేరి, నిరుపయోగంగా మారడంతో, దానిని కూల్చి నూతన భవన నిర్మాణ పనులు చేపట్టాలని మాజీ సర్పంచ్ టొంపల తిరుపతిరావు ఆధ్వర్యంలో హరిజన వీధి వాసులంతా కలిసి వినతిపత్రం అందజేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులకు కనీస మౌలిక సదుపాయలు లేనందున, తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ నూతన విధానాలపై ఏజెంట్ల నిరసన




**ఇచ్ఛాపురం, అక్టోబర్ 30(వార్త):** ఎల్ఐసీ ఇటీవల తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆలిండియా ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఇచ్ఛాపురంలోని ఎల్ఐసీ శాటి లైట్ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం ఏజెంట్లు నిరసన కార్యక్రమం చేపట్టారు.

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

పాలసీలపై బోనస్ పెంచాలని, జీఎస్టీ రద్దు చేయాలని, ఏజెంట్స్ కమిషన్ పెంచాలని, క్లా బ్యాక్ క్లాజ్ రద్దు చేయాలని, పాలసీలను పాత పద్ధతిలో కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్ రాజు, పి.ఢిల్లీశ్వరరావు, మట్ట ధర్మ రాజు, కొణతాల దివాకర్ రెడ్డి, కాపలా తిరుపతిరావు, దుర్యోధన రెడ్డి, వెంకట్ రావు, గిరిబాబురెడ్డి, బుడంకాయల వెంకటరమణ, గోవింద, సూర్య కుమార్, రాధాకృష్ణ, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

### ఉద్యోగ విరమణ పోలీసు అధికారులకు

# ఘనంగా సత్కారం

## కుటుంబ సభ్యులతో శేషా జీవితాన్ని ఆనందంగా గడపాలి



శ్రీకాకుళం అక్టోబర్ 30 (వార్త): ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసు అధికారులు కుటుంబ సభ్యులతో ఆనందంగా శేషా జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అక్టోబర్ 31 తేదీన ఉద్యోగం విరమణ పొందనున్న సబ్ ఇన్స్పెక్టర్ లు పీవీ రమణ, కె.శివాజీ , కె.గోపాల్ రావు అను వారిని బుధవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యుల సమక్షంలో సాల్వులతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. పివి రమణ ప్రస్తుతం మహిళా పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ గాను, శివాజీ పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సబ్ ఇన్స్పెక్టర్ గాను, గోపాల్‌రావు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్నారు. గోపాలరావు అనారోగ్య కారణం చేత పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరు కాలేకపోయిను. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో విధి నిర్వహణలు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యం పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాసరావు, దేవుడు, శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కృష్ణం నాయుడు రాధాకృష్ణ భుజంగరావు అరుణకుమారి జగదంబ, పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.









# పోలీసు అమరవీరులకు జోహార్లు

## కొవ్వొత్తులతో అమర వీరులకు ఘనంగా నివాళులర్పించిన పోలీసు యంత్రాంగం








శ్రీకాకుళం అక్టోబర్ 30 (వార్త): విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో ఘనంగా నివళులర్పించిన జిల్లా పోలీసు యంత్రాంగం.జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ ఉత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నుండి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ వివేకానంద ఎస్పీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ ర్యాలీలో భాగంగా పోలీసులు కావాతు చేసుకుంటూ డే అండ్ నైట్ కూడలి మీదుగా దేశ భక్తి గీతాలతో ఏడు రోడ్ల కూడలి వరకు సాగి మానవహారంగా ఏర్పడి అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి సిహెచ్ వివేకానంద మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి,రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ దినం శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో జిల్లా కేంద్రంగా కొవ్వొత్తిలు ర్యాలీ నిర్వహించి విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన మా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించడం జరిగిందని పేర్కొన్నారు. అక్టోబర్ 21వ తేది నుంచి జిల్లాలో అమర వీరుల స్మారకోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వ్యాస రచన పోటీలు,వైద్య శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, శాంతియుత సమాజ స్థాపనలో ఈ ఏడాది దేశంలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు, అవతారం ఉమా మహేశ్వరరావు,పైడిపు నాయుడు,ఆర్ఐ నర్సింగ రావు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఎన్సిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# అమరవీరుల త్యాగాలపై జిల్లా వ్యాప్తంగా సెమినార్లు
















శ్రీకాకుళం, అక్టోబరు 30 (వార్త): అమరవీరుల త్యాగాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న విద్యార్థులకు సంబంధిత పోలీస్ అధికారులు అమరవీరుల త్యాగాలు గురించి సెమినార్‌లు రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దేశ, అంతర్గత భద్రతలో పోలీసుల యొక్క త్యాగాలు మరో లేనివని అటువంటి అమరవీరుల వీర త్యాగాలను ప్రతి ఒక్కరు తెలుసుకునే అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. 1959, అక్టోబరు 21 లడక్‌లో జవానులను బలిగొనడంతో వారి వీర మరణానికి చిహ్నంగా ప్రతి ఏడాది అక్టోబరు 21వ తేదీన అమర వీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నాము అని పేర్కొన్నారు.

మన శ్రీకాకుళం జిల్లాలో అంతర్గత భద్రతలో భాగంగా శత్రువులతో వీరోచితంగా ఎదుర్కొని 5గురు పోలీసులు ప్రాణాలు అర్పించి వీర మరణం పొంది అమర వీరులుగా నిలిచారని అన్నారు.ప్రతి విద్యార్థి దేశ భక్తితో పాటు పోలీసుల త్యాగాలను గౌరవిస్తూ కష్ట పడే మనస్తత్వం,మంచి భావాలను పెంపొందించుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## కేళీలను ఏరివేయాలి

సంతబొమ్మాళి, అక్టోబర్ 30 (వార్త ) : వరి పైరులో రాబోవు పంటకాలాలకు వినియోగించుకునేందుకు గానూ రైతు స్థాయిలో నాణ్యమైన విత్తనోత్పత్తికి కేళీల ఏరివేత తప్పని సరి అని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు రైతులకు సూచించారు. మండలంలోని చిన్న తుంగాం గ్రామంలో నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు.. నాణ్యమైన విత్తనోత్పత్తికి మూలవిత్తన ఎంపికతో పాటు ప్రణాళికాబద్ధంగా కేళీల ఏరివేత వంటి రైతు వారీ పాటించే చిన్న చిన్న మెళకువలను పాటించి నాణ్యమైన విత్తనోత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. కేళీల ఏరివేత చేపట్టవలసిన పంట దశలను వివరించారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు ధర్మాన అచ్యుతరావు, సిమ్మ గోవిందరావు, సిమ్మ ప్రసాద్, కాని సింహాద్రి, తంగి రామారావు, తంగి భాస్కరరావు, అనుపోజు వెంకటరమణ, సిమ్మ బలరాం, ధర్మాన రాము, ఏలాల వెంకటరావు, వాన రాములు, నేతింటి అప్పన్న, గ్రామ వ్యవసాయ సహాయకురాలు తలగాపు గౌతమి పాల్గొన్నారు.




## యదేచ్ఛగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా?



వంగర, అక్టోబర్ 30 (వార్త): వంగర మండలంలోని ఏర్పాటు చేసిన మద్యం షాపుల నుండి యదేచ్ఛగా ఇక్కడ బెల్ట్ షాపులకు షాపుల నుండి మద్యం సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. మండలంలో మద్యం ను గ్రామాలకు మద్యం బాటిళ్లు సరఫరా అవుతున్నాయి.బెల్ట్ షాపులకు సరఫరాచేయకూడదని నేరుగా ఇస్తే భారీ జరిమానా తప్పదని నేరుగా ముఖ్యమంత్రిచంద్ర బాబు నాయుడు మద్యం షా పులకు వార్నింగ్‌లు (హెచ్చరికలు) చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్ట్ షాపులను అనుమతించ వద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బెల్ట్ షాపులకు మద్యం విక్రయించే లిక్కర్ షాపులకు రూ.5 లక్షల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ అమ్మినా ఊరుకోబోమని హెచ్చరించారు. ఇవేమీ ఇక్కడ పట్టించుకోకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం ను బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. మండలంలోరెండు మద్యం షాపులు ఉన్నాయి. మద్దువలసలో ఒకటి, ఎం.సీతారాంపురం మరొక మద్యం షాపులు ఏర్పాటు చేశారు. ఈ షాపుల నుండి అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవుతున్నట్లు తెలిసింది. మరి ప్రభుత్వ ఆదేశాలకు పట్టించుకోకుండా ఇలా చేయడంలో విడ్డూరంగా ఉంది.

## యువత మత్తుకు చిత్తు కావద్దు

### ఎస్సై షేక్ శంకర్

వంగర, అక్టోబర్ 30 (వార్త): యువత మత్తు పదార్థాలకు చిత్తూఐ బానిసకావద్దని వంగర ఎస్సై షేక్ శంకర్ అన్నారు. బుధవారం వంగర బస్టాండ్ ఆవరణలో ఎస్.ఐ షేక్ శంకర్ సంకల్పం పేరుతో యూవత, ప్రజలు తో మారక ద్రవ్యలు కోసం అవగాహనా నిర్వహించిరు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి మద్యపానం ధూమపానం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన అన్నారు. విద్యార్థులకు మత్తు పదార్థాలపై వచ్చే అనార్థాలు గూర్చి వివరించారు. యువత చెడు వ్యసనాలకు బానిస అయితే అటువంటి వారి భవిష్యత్తు అంధకారము అవడంతోపాటు వారి కుటుంబాలు కూడా చిన్న బిన్నం అవుతావని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

# పోక్సో కేసులో యువకుడి అరెస్టు

**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** సారవకోట మండలంలోని కురిడింగి గ్రామానికి చెందిన యువకుడు తిరుమలను పోక్సో కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్ఐ లక్ష్మీనరసింహ తెలిపారు. ఈనెల 16న గొర్రిబంద పంచాయతీకి చెందిన బాలికను నమ్మించి గర్భవతిని చేసినట్లు నమోదైన కేసుపై డీపీటీసీ డీఎస్పీ విచారణ చేపట్టారన్నారు. ఆ యువకుడిని పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద అరెస్టు చేశామన్నారు. ఆయనను కోర్టులో హాజరుపరచగా, రిమాండ్ విధించారని తెలిపారు.

# పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**జలుమూరు, అక్టోబర్ 30(వార్త) :** పాడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం కిన్నెరవాడ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన, పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణపై పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుల సూచన మేరకు పశువులకు సరైన సమయంలో టీకాలు వేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, దేశవాళీ, హైబ్రిడ్ జాతుల పశువుల పెంపకం ద్వారా పాల దిగుబడి పెరగాలని, తద్వారా పాడి రైతులు లాభపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.మురళీధర్, డా.వి.జయరాజు, ఏడీ లోకనాథం, డా.సీహెచ్ కిశోర్‌కుమార్, పశు వైద్య సిబ్బంది, కూటమి మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వార్డుల్లో వైద్య శిబిరాలు నిర్వహించండి



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 30(వార్త):** సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో వార్డుల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ మధుమూర్తి కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన బుధవారం ఇచ్ఛాపురం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పాత ఇనుప విద్యుత్ స్తంభాలు మార్చాలని కోరారు. వార్డులలో ఆవులు, పందులు సంచారం నిలుపుదల చేయాలని వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ విన్నవించారు.

11వ వార్డులో వారం రోజు లుగా మంచినీరు రావడం లేదని కౌన్సిలర్ ఆశి లీలారాణి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. శ్మశాన వాటిక వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, రోడ్లకు ఇరువైపులా వీధి లైట్లు వేయాలని వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి కోరారు. సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని సన్మానించిన ఉపాధి హామీ సిబ్బంది



**కొత్తూరు, అక్టోబర్ 30 (వార్త):** కొత్తూరు మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది బుధవారం పాతపట్నం శాసన సభ్యుడు మామిడి గోవిందరావును ఘనంగా సన్మానించారు. శ్రామికుడిగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని పలువురు ఉపాధి హామీ సిబ్బంది ఆయనను కొనియాడారు. ఉపాధి హామీ పథకంలో అనేక సమస్యలతో సతమతమవుతూ విధులు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం దృష్టికి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను తీసుకువెళ్లి న్యాయం చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న విషయం తనకు తెలుసని తెలిపారు. అభిమానంతో అందరూ తనని ఎమ్మెల్యేగా గెలిపించిన రుణం తీర్చుకుంటానన్నారు. క్షేత్ర సహాయకుల సమస్యలన్నిటిని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, గ్రామాలలో క్షేత్ర సహాయకులపై ప్రజలకు ఒక అపోహ ఉందని, క్షేత్రస్థాయిలో తప్పులు చేసే ఆస్కారం వారికి ఉండనేది అవాస్తవమని ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధి సిబ్బందికి వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఏపీవో ప్రేమలత, ఈసీ శ్రావణి, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్స్, క్షేత్ర సహాయకులు, మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకుడు అగతమూడి భైరాగి నాయుడు, టొంపల తిరుపతి, పెద్దిన అమర్, అరుణ్‌బాబు, లోతుగెడ్డ తాతబాబునాయుడు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భూ సమస్యలను పరిష్కరించే దిశగా ఆయా రెవెన్యూ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. నరసన్నపేట మండలం తామరపల్లి పంచాయతీలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ. రీ సర్వే జరిగిన రైతులు 200మంది ఉన్నారని, ఇప్పటివరకు 28 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డీటీ కృష్ణారావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భేటీ



**జలుమూరు, అక్టోబర్ 30(వార్త):** పోలాకి మండలం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లావణ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

## మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటుచేయాలి



**జలుమూరు, అక్టోబర్ 30(వార్త) :** మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏను ప్రకటించాలని ఆదివాసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఇచ్ఛాపురంలో శుక్రవారం జరిగే బహిరంగ సభలో ఈ మేరకు ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గురడి అప్పన్న, రాజు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడీ దీపాల పంపిణీ

**మెళియాపుట్టి, అక్టోబర్ 30(వార్త):** చీపురుపల్లి నిర్వాసిత ప్రాంతంలో దీపావళి నాటికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు సొంత డబ్బులు వెచ్చించి 50ఎల్ఈడీ వీధి దీపాలను జనసేన పార్టీ నాయకులు కె.భవాని అందించారు. ఆమె ఇటీవల ఆ గ్రామంలో పర్యటించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆ సమయంలో విద్యుత్ దీపాలు లేని విషయం తెలుసుకుని సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎల్ఈడీ లైట్లతో పాటు సామగ్రి అందజేసి, విద్యుత్ సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, తిరునగరి ప్రసాద్, లక్ష్మీపురం కిరణ్‌కుమార్, చీపురుపల్లి పంచాయతీ సర్పంచ్ యవ్వారి ఈశ్వరరావు, సత్యనారాయణ రాథో, అజయ్‌కుమార్, విజయ్‌కుమార్ దొర, దుప్పల భరత్, మధుసూదనరావు, ప్రగడ మోహన్‌బాబు, కాట కన్నారావు, లింగరాజు, చంద్రశేఖర్, మహేష్, శోభన్‌బాబు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413